MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 25-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు

- ఈ సందర్భంగా రూ. 5.83 కోట్లతో నియోజకవర్గంలో 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణం,
- రూ. 5.01 కోట్లతో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణం,
- రూ. 3 కోట్లతో నియోజకవర్గంలో 10 %+ర% భవనాల నిర్మాణం,
- రూ. 3.65 కోట్లతో బంజారా భవన్ కోసం అదనపు సౌకర్యాలు (కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా మరియు విద్యుదీకరణ),
- రూ. 1 కోటితో కొడంగల్‌లో ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్‌కు శంకుస్థాపన,
- రూ. 1.30 కోట్లతో అగ్నిమాపక కేంద్రం నిర్మాణం.
- రూ. 1.40 కోట్లతో కొడంగల్‌లో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం,
- రూ. 4.91 కోట్లతో కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు %డ% కాంపౌండ్ వాల్స్ నిర్మాణం,
- రూ. 4.45 కోట్లతో సిసి రోడ్లు %డ% భూగర్భ డ్రైనేజీలు (యుజిడిలు) నిర్మాణం,
- రూ. 2.95 కోట్లతో నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు మరియు గ్రంథాలయ భవనాల ప్రారంభం,
- రూ.60 కోట్లతో కొడంగల్ పట్టణంలో రోడ్డు విస్తరణ,





**మద్దూర్, కొడంగల్ (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** సోమవారం కొడంగల్ నియోజకవర్గంలో రూ.103 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. రూ. 5 కోట్లతో గెస్ట్ హౌస్ నిర్మాణం, రూ. 4.50 కోట్లతో కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో కొత్త అభివృద్ధి పనులు చేపట్టేందుకు శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రాల్లోని కోటి మంది ఆడపడుచులను గౌరవించే విధంగా నాణ్యమైన చీరలను అందించడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే దిశగా ప్రతి సంక్షేమ కార్యక్రమాలను ఆడపడుచుల పేరుననే చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజాపాలన వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మహిళలు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకోవడం, ఆర్టీసీ లో అద్దె బస్సులు నడిపించే విధంగా వెయ్యి మంది మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మించుకునేందుకు సహకరించడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యాన్ని అందిస్తున్నట్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని, 200 యూనిట్ల వరకు ఉచిత వి విద్యుత్తును అందించడం జరుగుతుందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొడంగల్ నియోజకవర్గాన్ని పారిశ్రామిక, విద్యా రంగాల్లో అభివృద్ధి చెందే దిశగా

2లో

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## చర్లలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం

## 35 లక్షల రూపాయలతో డ్వాక్రా సంఘాలకి ప్రభుత్వం బస్సు అందజేత

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు

2లో





## స్మశాన వాటికను శుభ్రం చేయాలని ఆదేశం

**-మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రాం రెడ్డి**

**చౌటుప్పల్.నవంబర్ 24. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల పట్టణ నడిబొడ్డులో ఉన్న స్మశాన వాటిక ఊర చెరువు నిండిపోవడంతో పూర్తిగా మునిగిపోయి ఉన్నది. స్మశాన వాటికలో ఖననం చేయటానికి సరియైన స్థలం లేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి స్మశాన వాటికను సందర్శించి పరిశీలించారు. స్మశాన వాటిక ఉన్న ప్రదేశాన్ని అంతిమ సంస్కారాలకు అనుకూలంగా శుభ్రం చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. అక్కడ జరుగుతున్న పనులను స్వయంగా ఆయన పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీధర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్, జవాన్ అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రవి కుటుంబ సభ్యులకు పరమ పరామర్శ



**తుంగతుర్తి క్రైమ్ మిర్రర్ తుంగతుర్తి :** మండలంలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన జలగం రవి అనారోగ్యంతో మృతి చెందడంతో రవి పదవరోజు సంతాప కార్యక్రమంలో రవి కుటుంబాన్ని వివిధ గ్రామాలకు చెందిన అతని మిత్రులు పరామర్శించారు. చిన్న వయసులోనే రవి మృతి చెందడం బాధాకరమని రవితో ఉన్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, సైదులు, శ్రీకాంత్, నాగయ్య, వంశీ,యాదగిరి,యల్లయ్య,వెంకన్న, కృష్ణ,యల్లయ్య,నరేష్, నవీన్, వీరయ్య,నాగరాజ, సతీష్, శేఖర్,రాజు, యాకయ్య పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**చర్ల, క్రైమ్ మిర్రర్ :** చర్ల మండలంలో సోమవారం రైతు వేదికలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరాగాంధీ జయంతి రోజున మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించడం జరిగిందని దానిలో భాగంగా ఉచిత కరెంటు ఇస్తున్నామని డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలని ఆర్థికంగా అభివృద్ధిలోకి నడిపించేందుకు కృషి చేస్తున్నామని చర్ల మండలంలో 900 సంఘాలు ఉన్నాయని 9,000 మంది సభ్యులు ఉన్నారని అన్నారు. ఎవరైనా అకస్మాత్తుగా మరణించినట్లయితే 2 లక్షల రూపాయలు భీమా ఇస్తున్నామని అని యాక్సిడెంట్ లో మరణించినట్లయితే 10 లక్షల రూపాయలు భీమా అందిస్తున్నామని మరణించిన వారి పైన సంఘంలో ఏవైనా బకాయిలు ఉన్నట్లయితే ఆ బకాయిలను పూర్తిగా మాఫీ చేస్తున్నామని

# శ్రమయేవ జయతే-జిల్లా సమిష్టి కృషి ఫలితం జాతీయ అవార్డు

**కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**కొత్తగూడెం క్రైమ్ మిర్రర్:** జిల్లా నీటి సంరక్షణలో సాధించిన విశిష్ట విజయాలకు గాను ప్రతిష్టాత్మక 'జల్ సంచయ్%-%జన్ భాగీదారీ' జాతీయస్థాయిలో కేటగిరీ%-%3లో రాష్ట్రంలో మొదటి స్థానాన్ని సాధించడం ,విశిష్ట ఫలితానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం రూ.25 లక్షల నగదు బహుమతిని ప్రకటించిన సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, సెంట్రల్ వాటర్ బోర్డ్ కమిషన్ మెంబర్ పృథ్విరాజ్ కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని సోమవారం స్థానిక ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీటి సంరక్షణకు చేపట్టిన ప్రతి కార్యక్రమం అధికారుల నిబద్ధత, గ్రామస్థాయి వర్గాల ప్రాముఖ్యతతో విజయవంతమైందని అన్నారు, శ్రమయేవ జయతే అనే నానుడికి నిజమైన ప్రతీరూపంగా భద్రాద్రి కొత్తగూడెం నిలిచిందని, జిల్లా సాధించిన చిత్రాలు,గణాంకాలు జాతీయ స్థాయి వేదికపై చూసినప్పుడు గర్వ భావన కలుగుతోందని అన్నారు. మొదట తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతలు ఎలా త్రవ్వాలన్న దానిపై పరిశీలన జరిపి ఎంపీడీవోలు ప్రతిపాదించిన మోడల్‌ను అమలులోకి తీసుకువచ్చామని, తరువాత ఉపాధి హామీ కూలీలు, పంచాయతీ వర్గల తో ప్రత్యక్షంగా పాల్గొనడంతో త్రవ్వకాలలో ఎదురయ్యే సమస్యలను గుర్తించగలిగామని తెలిపారు. పనికి కావాల్సిన చిన్న పరికరాలు కూడా అందుబాటులో లేకపోవడంతో "పలుగు పార" పరికరాలను జిల్లావ్యాప్తంగా పంపిణీ చేసి కూలీలకు సహాయంగా నిలిచామన్నారు. పంచాయతీ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లతో ప్రారంభమైన ఒక ఉద్యమంలా అన్ని శాఖల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా విస్తరించి, జాతీయస్థాయిలో జిల్లాకు ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందించిందని చెప్పారు. అవార్డు సాధించడం ముఖ్య లక్ష్యం కాదని, భూగర్భ జలాల పరిరక్షణ, వ్యవసాయానికి నీటి అందుబాటును పెంచడం, వర్షపు నీరు భూమిలో చేరేలా చేయడం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.25 లక్షల బహుమతిని కూలీలకు త్రవ్వకాల భారాన్ని తగ్గించే యంత్ర పరికరాల కొనుగోళ్లకు వినియోగించాలన్న సూచన చేశారు. అదేవిధంగా జిల్లాలో ఇప్పటికే తవ్విన ఇంకుడు గుంతలను శుభ్రపరిచే కార్యక్రమాలు ప్రారంభించాలని, బయోచార్, ఫామ్ పా%శీ%డ్ల నిర్మాణం ద్వార నేల సారాన్ని కాపాడి భూభాగ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లావ్యాప్తంగా సూచనలు జారీ చేశారని తెలిపారు. బయో చార్ట్ తయారీ మరియు ఫామ్ పాండ్ తవ్వకం ద్వారా మట్టిని కాపాడాలని దాని ద్వారా రైతులు అభివృద్ధి చెందుతారని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లాకు జాతీయస్థాయి గుర్తింపు తీసుకువచ్చిన జిల్లా అధికారులకు,ఎంపీడీవోలు, పంచాయతీ సిబ్బంది, వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, వైద్యశాఖ, ఇరిగేషన్ ,సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేసి సత్కరించారు. నీటి సంరక్షణ ఉద్యమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ఈ ఉత్సాహం, ఈ కృషి అదే విధంగా కొనసాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు






కృషి చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా మైనార్టీ శాఖ ద్వారా 625 లబ్ధిదారులకు ఆర్థిక సహాయ నిమిత్తం వికారాబాద్ , నారాయణపేట జిల్లాలోని కొంతమంది లబ్ధిదారులకు పౌల్ట్రీ, గొర్రెల ఫామ్ ఏర్పాటు నిమిత్తం ఆర్థిక సహాయ చెక్కులను ముఖ్యమంత్రి అందజేశారు.కార్యక్రమంలో భాగంగా మహిళా శక్తి పథకంలో భాగంగా మద్దూరు మండల మహిళా సమాఖ్య సౌజన్యంతో నడపనున్న ఆర్టీసీ బస్సును ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల సభ్యులకు 300 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును ముఖ్య మంత్రి అందజేశారు.

**కొడంగల్, కోస్గి, మద్దూర్,**

బొంరాస్ పేట, దౌల్తాబాద్, గుండుమల్, కొత్తపల్లి, దుద్యాల మండలాలలో అక్షయ పాత్ర వారు మధ్యాహ్న భోజనం అందిస్తున్న హరే కృష్ణ ఫౌండేషన్ కిచెన్ షెడ్ కు భూమి పూజ చేశారు. అక్షయ పాత్ర ద్వారా 312 పాఠశాలల్లోని 28 వేల విద్యార్థులకు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, పోలీస్ హౌసింగ్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, విజయ కుమార్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నా యక్, వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కడా ప్రత్యేక అధికారి వెంకట్రెడ్డి, అక్షర పాత్ర ఫౌండేషన్ చైర్మన్ సత్యగౌడ చంద్రప్రభు దాస్ జీ తో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సమాజ అభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకం

- కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** సమాజ అభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల యొక్క పనితీరు వెలకట్టలేనిదని కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో మహిళా అభ్యున్నతికి అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాలచంద్ర స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 3 నెలల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందిన సుమారు 40 మంది మహిళలు ప్రదర్శించిన వృత్తి నైపుణ్య ముగింపు కార్యక్రమంలో లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా స్వయం సమృద్ధి వైపు ప్రోత్సహించే దిశగా స్వచ్ఛంద సేవా సంస్థల పనితీరు అభినందనీయమని అన్నారు. నిరుపేద మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేస్తున్న అభయ ఫౌండేషన్ రాష్ట్ర వ్యాప్తంగా తన సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తోందని, వారి సేవలు అభినందనీయమని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ప్రాథమిక కుట్టు నైపుణ్యాల నుండి అడ్వాన్స్‌డ్ టైలరింగ్ టెక్నిక్స్ వరకు ఆచరణాత్మకమైన శిక్షణ అందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు మూడు నెలల పాటు శిక్షణ పొంది నేర్చుకున్న పనితీరును మరియు కుట్టిన వస్త్రాలను పరిశీలించి అభినందించారు. శిక్షణను పూర్తి చేసిన తరువాత, మహిళలు స్వంతంగా చిన్న వ్యాపారం ప్రారంభించేందుకు సహాయపడాలన్న ఉద్దేశంతో సంస్థ సబ్సిడీపై



అందించిన 36 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అనంతరం లక్ష్మీ నరసింహ్మ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అందుకే స్వయం ఉపాధిని ప్రోత్సహించే ఈ ప్రాజెక్టులను నిరంతరం కొనసాగించడానికి ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కుట్టు మిషన్లను అందుకున్న మహిళలు అభయ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలియజేసినట్లు అన్నారు. సామాజిక సేవలో అడుగడుగునా కొత్త కార్యక్రమాలతో స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న సేవలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల ప్రశంసలు పొందుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ ఉమెన్ ఎంపవర్మెంట్ డైరెక్టర్ కృష్ణవేణి, కోఆర్డినేటర్ మంగ, టైలరింగ్ శిక్షకురాలు విజయ, కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్ బాబా మరియు స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన చింతల దామోదర్ రెడ్డి

**చౌటుప్పల్.నవంబర్ 24. క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో తాళ్ల సింగారం, మందోళ్ల గూడెం, ఎస్ లింగోటం, నేలపట్ల గ్రామాలలో ఏర్పాటుచేసినటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం సంఘ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి సందర్శించి కొనుగోలు కేంద్రాల్లోని ఇన్చార్జి నుండి కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ.ఈ.ఓ లు రైతుల ధాన్యాన్ని పరిశీలించి ఏ గ్రేడ్ ధాన్యాన్ని ఏ గ్రేడ్ కింద తూకం వేయించాలని, బి గ్రేడ్ ధాన్యాన్ని బి గ్రేడ్ కింద తూకం వేయించాలని తెలిపారు. అలా కాకుండా మొత్తం ధాన్యాన్ని బి గ్రేడ్ కింద తూకం వేయించినచో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను ఎప్పటికప్పుడు మిల్లుకు తరలించాలని లేకపోతే తూకం తగ్గి రైతులకు నష్టం వస్తుందని తెలిపారు. రైతు మిల్లుల దగ్గర చాలా లారీలు ఉన్నాయని వాటిని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. రైతులు కూడా తమ ధాన్యాన్ని ఎండ పెట్టుకోవటంతో పాటు తాలు



పట్టుకోవాలని సూచించారు. లేకపోతే హమాలీలకు కూలి పడక వెళ్లిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వై రమేష్, రైతులు పాల్గొన్నారు.

# స్వర్గీయ చింతల భూపాల్ రెడ్డి కి కొవ్వొత్తులతో నివాళులు

- నాగులకుంటను తీర్చిదిద్ది తన ఘనత చింతల భూపాల్ రెడ్డికే దక్కుతుంది
- సిపిఎం పార్టీ నాయకులు ఎండి పాషా, బండారు నరసింహ,గోషిక కరుణాకర్

**చౌటుప్పల్. నవంబర్ 24. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని నాగులకుంటను అభివృద్ధి చేసిన ఘనత అపర భగీరథుడు స్వర్గీయ చింతల భూపాల్ రెడ్డి కే దక్కుతుందని జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండారు నరసింహ, గోశిక కరుణాకర్ లు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి చౌటుప్పల సిపిఎం పార్టీ మున్సిపాలిటీ 16వ వార్డు శాఖ ఆధ్వర్యంలో నాగులకుంట వద్ద ఉన్న స్వర్గీయ చింతల భూపాల్ రెడ్డి స్తూపం వద్ద వారి చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమరజీవి కందాల రంగారెడ్డి మరణాంతరం చౌటుప్పల్ లో సిపిఎం పార్టీ అభివృద్ధికై ఆర్టీసీ డ్రైవర్ ఉద్యోగం చేస్తున్న భూపాల్ రెడ్డి పార్టీ కార్యక్రమాల రీత్యా ఉద్యోగానికి వదులుకొని ప్రజాసేవ కోసం సర్పంచ్ గా, ఎంపీటీసీగా ,పనిచేసి చౌటుప్పల్ గ్రామపంచాయతీని జాతీయస్థాయిలో తీర్చిదిద్ది ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగింది. ఆయన సర్పంచ్ గా ఉన్న సమయంలో తంగడిపల్లి రోడ్డులో గల చిన్న కుంటను ఊరికి నీటి కరువు రావడంతో అవసరాల రీత్యా నీటి ఎద్దడిని తీర్చడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నాయకులు బత్తుల దాసు, బొడ్డు రాజు గోపగోని లక్ష్మణ్, పుష్పాగుల శ్రీనివాస్, ఉష్కాగుల రమేష్, ఎండి ఖయ్యూం ,బత్తుల శంకర్, కల్వకుంట్ల శివ, తూర్పునూరు మల్లేశం, భావనలపల్లి స్వామి, ప్రసాద్, బాబు, జానీ ,యాదయ్య, బత్తుల రమేష్, మల్లేష్, కృష్ణ, 16వ వార్డు కాలనీవాసులు పాల్గొన్నారు.





# అమరేశ్వర సన్నిధిలో అయ్యప్ప మాలధారణ

- గురు స్వామి రాజమౌళి ఆధ్వర్యంలో

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామంలోని అమరేశ్వర ఆలయంలో అర్చకులు వంగల సత్యనారాయణ చారి మంత్రోచ్ఛరణతో అయ్యప్ప మాల ధారణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు సత్యనారాయణ చారి మాట్లాడుతూ..అయ్యప్పస్వామి దీక్ష కారణంగా భక్తుల్లో ఆధ్యాత్మిక జీవనశైలితోపాటు, సేవాగుణం అలవడుతుందని తెలిపారు. కార్తీకమాసంలో లక్షలాది మంది భక్తులు అయ్యప్ప స్వామి మాలధారణతో తమ జీవితాల్లో సానుకూల మార్పును స్వాగతిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు మేడిపల్లి వెంకటస్వామి, లింగంపల్లి మాధవరావు, అమృత నగేష్, పుట్ట రాజబాపు, వావిలాల రామ్ చందర్, మరియూ అయ్యప్ప మాలధారణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తపస్ నవాబ్ పేట్ మండల అధ్యక్షులుగా రాజేందర్..ప్రధాన కార్యదర్శిల ఎన్నిక శ్రీరామ్ ఎన్నిక

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల అధ్యక్షులుగా సి.రాజేందర్ ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్ లను ఎన్నుకోవడం జరిగిందని తపస్ జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డి అన్నారు.సోమవారం వికారాబాద్ పట్టణంలోని తపస్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి చంద్రమౌళి సమక్షంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నవాబ్ పేట్ మండల నూతన అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి ఎన్నికలు నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షులుగా సి.రాజేందర్ మాదిరెడ్డిపల్లి ఎంపీపీఎస్ పాఠశాల,ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్ ముబారక్ పూర్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు కే.అంజిరెడ్డి మాట్లాడుతూ తపస్ విద్యారంగా సమస్యలు సాధించడంతోపాటు విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేలా బాధ్యతహితంగా నూతనంగా ఎన్నికైన వారు పని చేయాలని చెప్పారు.మండలంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి తపస్ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షకులు అనంతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమల్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ప్రసాద్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామానికి చెందిన బచ్చలకూర గెలవమ్మ, తోటపల్లి గ్రామానికి చెందిన ఆయిల దశరథం సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్ళ సురేష్ గౌడ్, కంపిల్లా భీమ్, దారమోని గణేష్, మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, వర్కర్ల దేవయ్య, ఐలా శేఖర్ గౌడ్, ఈశ్వరయ్య, వెంకటయ్య, మల్లేష్, రత్నం, కృష్ణయ్య, దేవయ్య, గోపాల్, మల్లయ్య, మల్లేష్, సంజీవ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ అమలకు ఇచ్చిన నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలి

**సిఐటియు**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** అధికారంలో ఉన్న కేంద్రలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలు గు లేబర్ కోడ్ ల అమలుకు ఇచ్చిన నోటిఫికేషన్ ని ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వలిగొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద లేబర్ కోడ్ల అమలకై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ పత్రాలను సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం రాకముందు కార్మికులు తన ప్రాణాలు త్యాగం చేసి సుదీర్ఘ పోరాటాలు నిర్వహించి సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చిన తర్వాత కార్మిక చట్ట సవరణ పేరుతో కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల గొంతు కోసే నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకొచ్చిందని విమర్శించారు. ఈ కోడ్ల వల్ల కార్మికులు సంఘం పెట్టే హక్కును కోల్పోతున్నారని సం కార్మికుల యొక్క శ్రమ దోపిడి గురి అయ్యే పని గంటల పని విధానం పెరుగుతుందని, వేతనాలు పెంచుకునే హక్కు కూడా కోల్పోయి కార్పొరేట్ శక్తులకు లాభదాయకంగా ఉండే విధంగా ప్రభుత్వాలు ఈ కోడ్ ల ను తీసుకురావడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో ఈ కోడ్లు రద్దుకై జరిగే సిఐటి యూ చేసే పోరాటాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రద చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కొండే నరసింహా స్వామి రాములు రేణుక లలిత సాలయ్య లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** పేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ వారి ఆరోగ్యపరి రక్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వందలాది సంక్షేమ, అభివృద్ధి పథకాలతో పాటు కోట్ల రూపాయల నిధులతో ముఖ్యమంత్రి సహాయనిధిని అందజేస్తున్నదని కేఎన్ఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా అన్నారు. అనుకోనివిధంగా ఆపదల బారినపడ్డ వారితో పాటు అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య ఖర్చులు మంజూరు చేస్తూ అండగా నిలుస్తుంది అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన సుంకమతి వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన రూ.36వేల సీఎంఆర్ఎఫ్ సోమవారం మెకానిక్ బాబా లబ్ధిదారునికి అందజేశారు. సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు ఆపద సమయంలో ఆర్థిక భరోసానిస్తుందని పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలి: మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని భక్తి భావంతో మెలగాలని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ అన్నారు. సోమవారం కడ్తాల్ మండలంలోని మైసిగండి శివాలయంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుముడి కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి జైపాల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో వెలిగినప్పుడే ధర్మం నిలబడుతుందని తెలిపారు. ధర్మాన్ని పాటించేవారు తప్పనిసరిగా భక్తి భావంతోనే మెలుగుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్



భిక్య నాయక్ మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ నాయకులు పాండు నాయక్ భిక్య నాయక్ రాజు జానియా జగన్ నాయక్ నాగార్జున అయ్యప్ప స్వాములు ఆంజనేయ స్వాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన పబ్బు రాజు గౌడ్

**చౌటుప్పల్.నవంబర్ 24. క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ల ఆదేశానుసారం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ మహిళ శక్తి చీరలు పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం దండు మల్కాపురం గ్రామంలో మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్ లు పాల్గొని మహిళా శక్తి చీరలను వారి చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారితే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో కోటి




మంది మహిళలు కోటీశ్వరులు కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు గౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఎండీ గౌస్ ఖాన్, గ్రామ సెక్రెటరీ పాల్వాయి రమాదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల లీడర్లు, గ్రామ ప్రజలు తదితురులు పాల్గొన్నారు.

# మిత్ర - స్ఫూర్తి ఫ్రేమ్స్ పోస్టర్ ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** విద్యా రంగంలో కృషి చేసిన మహనీయుల ఫోటో.. బయోగ్రఫీ ని ఫోటో ఫ్రేమ్స్ రూపంలో పాఠశాల లోని ప్రతి తరగతి గదిలో ఏర్పాటు చేయడం మిత్ర స్ఫూర్తి ఫ్రేమ్స్ ప్రధాన ఉద్దేశ్యం అని మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా మిత్ర స్ఫూర్తి ఫ్రేమ్స్ పోస్టర్ను ను సోమవారం జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే మహనీయుల జీవన స్ఫూర్తి, చరిత్ర, ధర్మం, సేవా భావం వంటి విలువలను లోతుగా తెలుసుకుని భవిష్యత్తులో సమాజం పట్ల బాధ్యతగల పౌరులుగా ఎదగడం 'మిత్ర స్ఫూర్తి ఫ్రేమ్స్' యొక్క లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ నేత సభ్యులు పాల్గొన్నారు.



# కేతిరెడ్డిపల్లీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన భీమ్ భరత్



**చేవెళ్ల( క్రైమ్ మిర్రర్) నవంబర్ 24:** మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లీ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని లబ్ది దారులకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ నియామక పత్రం ఇచ్చి ప్రారంభించారు. ఈ స్కీమ్ ద్వారా అర్హులైన పేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను కేటాయించింది. సొంత స్థలం ఉన్నవారికే ఇండ్లను కేటాయిస్తోంది ప్రభుత్వం. వచ్చే విడత నుంచి ఇంటి స్థలం లేని వారికి ప్లాట్ మంజూరు చేసి రూ. 5 లక్షలతో ఇల్లు నిర్మించనుంది అని తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి అదనంగా రూ. లక్ష సాయం అందించనున్నట్లు తెలిపారు. అంటే బీసీ, మైనార్టీ వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు సాయంగా అందిస్తుంటే, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం రూ. 6 లక్షలు సాయం అందించనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లోనూ ఈ వాగ్దానం చేసింది.ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మహిళల పేరు మీదే అందించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మహిళలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగున్నట్లే అని పేర్కొంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మహిళ పేరు మీద మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి , చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి , మాజీ ఎంపీటీసీ లు కేబుల్ రాజు , గణేష్ గౌడ్, విఠల్ యాదవ్ , చిలుకూరు రాజు , %వఞ% ఆర్టీ కుమార్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిటి మహేందర్ గూటికే రమేష్ రెడ్డిమోని యాదయ్య,అంతమొల్ల, రాములు ,అనిమోని కృష్ణ,నడిమింటి బుచ్చిరెడ్డి, అంకారమోని భాను , కమ్మరి వెంకటయ్య , అనేమోని, మల్లేష్ ,దారెడ్డి నర్సింహారెడ్డి అంతమొల్ల సుధాకర్ ,ఎండి సయీద్ , ఎండీ మజీద్ ,%వీణ% షబ్బీర్ ,%వీఽ% అజస్ ,పల్లె రవి అంతమొల్ల సందీప్ ,జంగిటి వంశీ ,కుమ్మరికుంట్ల భిక్షపతి కుమ్మరికుంట్ల సత్తయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంగిటి మహేందర్ దారెడ్డి నర్సింహారెడ్డి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన ఆవుల సాయిమల్లు,కుమారుడు ఆవుల శివకుమార్ కు 33,000 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా ఇట్టి చెక్కును జిల్లా కాంగ్రెస్ నాయకులు బందారు నరసింహారెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యనారాయణ,అరూరు రజక సంఘం అధ్యక్షులు వెలిమినేటి సంతోష్ కుమార్,హై స్కూల్ మాజీ చైర్మన్ జినుకల మల్లేశం, ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ ఆవుల అంజయ్య జిల్లా యువజన నాయకులు కొయ్యగూర మధు, మహ్మద్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## తుంగపహాడ్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్,నవంబర్ 24 :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా సోమవారం గ్రామ పంచాయతీ ఆవరణలో చీరల పంపిణీ జరిగింది. చీరలు అందుకున్న మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్య యాదవ్, గ్రామ అధ్యక్షుడు బెదుదురి వెంకటరెడ్డి, నాయకులు సుదిరెడ్డి శేఖర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి మాధవరెడ్డి, ఎడిఎం దిలీప్, మచ్చ వెంకన్న, బలరాం, అనంతరెడ్డి, కరుణాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీను, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాధనలో లీగల్ ఎయిడ్ క్లినిక్

ఏర్పాటు చేసిన లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ కేంద్రం నందు ఎల్ ఎస్ యు ఎం లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేశారు. కేంద్రంలో వారి అడ్మిషన్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ లు పరిశీలించారు.అక్కడ ఉండే మానసిక వికలాంగులకి కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు,మౌలిక సదుపాయాల పై ఇంఛార్జి తో చర్చించి, భోజన నాణ్యత ను పరిశీలించారు.ఈ కేంద్రం నందు ఆశ్రయం పొందుతున్న వారికి ఉన్న సమస్యలు లీగల్ సర్వీసెస్ టీమ్ దృష్టికి తీసుకురావాలి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమం ఇంఛార్జి లు గోపతి మీనాక్షి, కనుమతరెడ్డి జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి మంత్రి తుమ్మల అధిక ప్రాధాన్యత

CMRF చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** స్థానిక 46వ డివిజన్ పరిధిలోని జూబ్లీ పుర, సారధి నగర్ లలో CMRF లబ్ధిదారులైన పద్మావత్ నిరంజన్ కు 60,000 రుద్ర స్వరూప రాణి కి 32,500 విలువ గల %జవీ=ఖీ% చెక్కులను కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ గారు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి సిఫారసు మేరకు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2 చెక్కులకు కలిపి రూ 92,500 మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ప్రజా సంక్షేమమే మంత్రి తుమ్మల అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు గారు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. పేద ప్రజలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర %వాదీజ% అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నాయకులు కాటం కొమురయ్య జెట్ట కృష్ణయ్య, దయ్యాల నాగేశ్వరరావు, కాటం యాదయ్య శనిగరం ఉప్పలయ్య ఎమ్మే రామకృష్ణ తుపాకుల నాగేశ్వరరావు మరాటి బీరేష్ గోనెల రవిశంకర్, మంగ యాదయ్య వట్టికూటి ఉమాదేవి సుధగాని మల్లికార్జున్ సుధగాని నరేష్ రుద్ర సదానందం పసుమర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# పులిగిల్ల ఉన్నత పాఠశాలలో కొత్త ఇంగ్లీష్ టీచర్ పోస్టును భర్తీ చేయాలి

వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర రావుకి ఎస్ఎఫ్ఐ వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో వెంటనే ఇంగ్లీష్ టీచర్ పోస్ట్ ను భర్తీ చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న టీచర్ గత ఆరు ఏడు నెలలుగా తన వ్యక్తిగత పనుల వలన పాఠశాలకు రాకపోవడంతో ఆ సబ్జెక్టుకు సంబంధించి ఇతర టీచర్స్ బోధించడంతో వారికి భారంగా మారింది రానున్న పదవ తరగతి పరీక్షలు ఉండడంతో విద్యార్థులు ఇంగ్లీష్ సంబంధించిన సబ్జెక్టులో వెనుకబడే అవకాశం ఉండడంతో వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ఇంగ్లీష్ పోస్టును భర్తీ చేసి విద్యార్థులు చదువులకు ముందుకు సాగేందుకు ప్రోత్సాహంగా టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కోరడం జరిగింది.కలెక్టర్ స్పందించి వెంటనే వారం రోజుల్లో కొత్త టీచర్ని అపాయింట్ చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బుగ్గ ఉదయ్ జ్యోతిబాస్ రాజు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ మంగళ మైసమ్మ గుడి వద్ద భూమి పూజ కార్యక్రమం



**బీబీనగర్, నవంబర్ 24(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కొండమడుగు గ్రామంలో శ్రీశ్రీ మంగళ మైసమ్మ గుడి వద్ద ఆఫీస్ రూమ్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆఫీసు రూమ్ దాత సయ్యద్ హైదర్ హుస్సేన్ ఆజాద్ ఆదేశాల మేరకై ఏర్పాటు చేయడం జరిగింది.ఈ భూమిపూజా కార్యక్రమం మాజీ జెడ్పిటిసి భాషబోయ్న పెంటయ్య చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ ఛైర్మన్ గాండ్ల బాలరాజు, మాజీ సర్పంచ్ కడెం లత రాజేష్ బాబు,ఉప సర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్,మాజీ సర్పంచ్ శివగల ఇస్తారి, మాజీ ఎంపీటీసీలు దేశం ముత్యాలు గౌడ్,కడెం చంద్రశేఖర్, మాజీ దేవస్థాన కమిటీ ఛైర్మన్ లు గార్లపాటి కృష్ణమూర్తి గుప్తా, బండమీది జంగయ్య గౌడ్, జల్లి అంజయ్య, దేవస్థానం కోశాధికారి ఆడెపు ఆంజనేయులు,మాజీ ఉపసర్పంచ్ కడెం సాయిలు, మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్,బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కనకపోయిన రాజ మల్లేష్, గ్రామ పెద్దలు ఎరుకలి బిక్షపతి గౌడ్ బత్తుల శ్రీనివాస్ గౌడ్ మొరగరం పాండు,కడెం జంగయ్య ఆరు ముండ్ల జాంగిర్, ఆకుల శేషు హనుమంతరావు,పంజాల పెద్ద శ్రీనివాస్ గౌడ్,భువనగిరి స్వామి గౌడ్,కడెం జంగయ్య, వట్నాల వెంకటేష్, ఉప్పల ఈశ్వర చారి, ఎరుకల రవి గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు ఆంజనేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# 420 అబద్ధాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది:గంగిడి మనోహర్ రెడ్డి

### స్థానిక ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు...



**చౌటుప్పల్.నవంబర్ 24. క్రైమ్ మిర్రర్ :** 420 అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపికి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సంస్థల ఎలక్షన్ లో భాగంగా చౌటుప్పల్ పురపాలక పరిధిలోని శుభం గార్డెన్లో కైరంకొండ అశోక్ అధ్యక్షతన సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి ముఖ్య నాయకులు డా.గంగిడి మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సర్పంచ్, వార్డు మెంబర్స్ గా చౌటుప్పల్ మండలంలోని 26 గ్రామ పంచాయతీలలో పోటీ చేసి ఎక్కువ గ్రామ పంచాయతీ లను బీజేపీ కైవసం చేసుకుంటున్నదని ధీమా వ్యక్తం చేశారు.రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ఆరు గ్యారంటీలు, 420 అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులకు ప్రజలు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ ఎలక్షన్ లో కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి బిజెపి పార్టీ విజయం దిశగా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్, శాగ చంద్రశేఖర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పాలకుల జంగయ్య గౌడ్, ఉడుగు యాదయ్య గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, రమణగోని శంకర్, యాస అశోక్ రెడ్డి, కాయితీ రమేష్ గౌడ్, దుర్గా కృష్ణ, పుట్టపర్తిని బాలరత్నం, పన్ను శ్రీనివాసరెడ్డి, పులిగిల్ల శ్రీనివాస్ చారి, సిహెచ్ ఎల్లేష్ తిండు, భాస్కర్, కొయ్యడ స్వామి, మహేందర్ రెడ్డి, తడక శ్రీనివాస్,అంజయ్య, నరసింహ, మల్లేశం,సంజీవ,రఘురాం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల చలో ఢిల్లీ కి బయలుదేరిన

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాల మహానాడు నాయకులు

**కరీంనగర్, నవంబర్ 24(క్రైమ్ మిర్రర్):** జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 రోజున పాల్గొనడం జరుగుతుంది. కావున మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తూ. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు.ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన జాతీయ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ %ఽ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నె రాజు, కరీంనగర్ జిల్లా అధ్యక్షు కాడె శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక ఆంజనేయులు, చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ కునమల్ల చంద్రయ్య, మానకొండూర్ ఇంచార్జ్ లింగం కుమార్, హుజూరాబాద్ ఇంచార్జ్ జిల్లా జూపాక శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ ఇరుకుల యాదగిరి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాల మహానాడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, చొప్పదండి టౌన్ ప్రెసిడెంట్ సంబోజి సునీల్, వైస్ ప్రెసిడెంట్ కనుమల్ల చందు గుంటపల్లి రవీందర్,తాళ్ల అంజయ్య సురేష్,దిలీప్, ప్రవీణ్,న్యాత రాజేందర్, యాలాల రమేష్,లింగం కుమార్, దొంత కనకయ్య ,సుంకె కిరణ్,కర్ర మణికంఠ,రొడ్డా మహేష్ ,రొడ్డా చంద్రశేఖర్,మాషం అనిల్, ఎలుక ప్రేమ్ చంద్,రొడ్డ అశ్రిత్ గాజుల ధర్మేందర్, మల్లం అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



## ఏకగ్రీవం కానున్న పెదనెమిల మొదటి వార్డు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అధికారులు ప్రకటించిన రిజర్వేషన్ ప్రకారం గ్రామంలో ఓ సామాజిక వర్గానికి ఒక్కరే ఓటరు ఉండటంతో వార్డు మెంబర్ ఎన్నిక ఏకగ్రీవం కానుంది. వివరాలలోకి వెళ్తే మండల పరిధిలోని పెదనెమిల గ్రామపంచాయతీ వార్డ్ రిజర్వేషన్లలో ఒకటవ వార్డు ఎస్టీ జనరల్ కు కేటాయించారు. గ్రామంలోని 10 వార్డులలో ఒకే ఒక్కరు ఎస్టీ సామాజిక వర్గానికి చెందినవారు ఓటరు ఉండడంతో ఎన్నిక ఏకగ్రీవం కానుంది. గ్రామంలో మొదటి వార్డు కు ఎన్నికలు నిర్వహించే అవసరం లేకుండా పోనుంది. ఎస్టీ సామాజికవర్గానికి చెందిన ఒక అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశాక, పరిశీలన అనంతరం ఆయనను అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు అధికారులు ప్రకటించనున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల అనంతరం ఉపసర్పంచి ఎన్నికకు వార్డు సభ్యుల మద్దతు చాలా అవసరం ఉన్నందున పంచాయతీ ఎన్నికలకు మెజారిటీ వార్డు మెంబర్లను గెలుపొందడం అవసరం. ఎలాంటి ఖర్చు లేకుండా ఏకాగ్రీవం కానున్న మొదటి వార్డు సభ్యురాలకు అదృష్టం కలిసి వచ్చిందని పలువురు గ్రామస్తులు అనుకుంటున్నారు.

# నూతన బస్సు సర్వీస్ ప్రారంభం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామం మాదిరే గోలిగూడెం నుండి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు నూతన బస్సు సేవ ప్రారంభమైంది. గోలిగూడెం ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ సేవను మంజూరు చేయించారు.

**బస్సు వేళలు**

మొదట ఉప్పల్ ఎక్స్ రోడ్ నుండి ఉదయం 5:30 కు బయలుదేరి భువనగిరికి ఆరు 15 నిమిషాలకు చేరుకుని గోలిగూడెంకు 7:40కి చేరుతుంది.రెండవ ట్రిప్పులో 9:45 కు బయలుదేరి 11 గంటలకు భువనగిరి చేరుకుని 12 గంటలకు గోలిగూడెం. వస్తుంది. మూడవ ట్రిప్ లో మధ్యాహ్నం 2:20కి బయలుదేరి 3:15కి భువనగిరి చేరుకుని నాలుగు 20 కి గోలిగూడం వరకు వస్తుంది.భువనగిరి పులిగిల్ల గోలిగూడెం మధ్య సరైన ప్రభుత్వ రవాణా లేకపోవడం వల్ల గతంలో ప్రజలు ఆటోలు, ఇతర ప్రైవేట్ వాహనాలపై ఆధారపడవలసి వచ్చేదన్నారు.ఈ బస్సు సదుపాయాన్ని గ్రామస్థులు తప్పకుండా వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాసర్ల నరసింహారెడ్డి, కొంతం ఎల్లారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కంచి రాములు, కొంతం నర్సిరెడ్డి, కొంతం బుచ్చిరెడ్డి, కొంతం ప్రభాకర్ రెడ్డి, కొంతం మధుసూధన్ రెడ్డి, మన్నెం జోగి రెడ్డి, కొలన్ యాదిరెడ్డి, కొంతం రమణారెడ్డి, తుమ్మల నరసింహారెడ్డి,పర్వతం రాజు,నారి కొమురయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బీసీల నుండి తొలగించిన 27 కులాలను మరల తిరిగి చేర్చాలి

**గత ప్రభుత్వానికి పట్టిన గతే పట్టదు అంటే బీసీల జాబితాలను వెంటనే చేర్చాలి**

**జాతీయ బీసీ యువసేన అధ్యక్షుడు పెచ్చెట్టి మురళి**



**కూకట్ పల్లి, నవంబర్ 24 (క్రైమ్ మిర్రర్) :** బీసీ ల నుండి తొలగించిన 27 కులాలను మరల తిరిగి బీసీ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ యువసేన ఆధ్వర్యంలో అధ్యక్షుడు పెచ్చెట్టి మురళీ రామాకృష్ణ రెడ్డి నేతృత్వంలో కూకట్ పల్లి వై జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయంలో రాత్రిపూట జీవో నెంబర్ 3 తీసుకుని వచ్చి 27 కులాలను తొలగించారని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటి రేవంత్ రెడ్డి సర్కార్ సైతం వారి మేనిఫెస్టోలో తమను బీసీలో మరల చేర్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని, ఇంకా ఆ హామీ నెరవేరలేదని గుర్తు చేశారు. ఇది ఇలానే కొనసాగితే బీసీ జాబితా నుంచి తొలగించిన 27 కులాల వారందరూ కలిసి త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు, కార్పొరేటర్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసి నిరసన తెలియజేస్తామని అన్నారు. తమ ఓటు బ్యాంకు గురించి మరచి ప్రభుత్వాలు ఆలస్యాన్ని చేస్తున్నాయని గత ప్రభుత్వానికి పట్టిన గతే పట్టవద్దు అనుకుంటే తమను బీసీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వై ఎఫ్ సి ఏ ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మన్ దొమ్మేటి సత్యనారాయణ, బీసీ యువసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ చప్పిడి బీమా ప్రసాద్, బిసి యువసేన పశ్చిమగోదావరి జిల్లా సమన్వయకర్త కదలి ధర్మారావు, బీసీ యువసేన తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం సమన్వయకర్త దొమ్మేటి శ్రీనివాస్, టి ఎస్ ఎస్ ఎస్ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, తొలగించిన 26 కులాల జేఏసీ లీగల్ అడ్వైజర్ దాడి శ్రీనివాస్, బీసీ యువసేన యువజన విభాగం నాయకులు మెల్లేటి రాంబాబు, వనస్థలిపురం శెట్టిబలిజ సంఘం ప్రధాన కార్యదర్శి కంద్రేగుల శ్రీనివాస్, ఆర్ జి కె ప్రగతి నగర్ శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు పాటి రమణ, ఆర్ జీకే ప్రగతి నగర్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయం భూములపై పనులు చేపడితే కఠిన చర్య తప్పదు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీ తిరుమల నాథ స్వామి దేవాలయ భూమికి సర్వే నెంబర్ 201 లోని 102 ఎకరాల భూమికి గుట్టకు నాలుగు వైపులా సర్వే నిర్వహించి హద్దురాలను ఏర్పాటు చేయాలని గత 13 నెలలుగా పలుమార్లు గ్రామస్థాయి నుండి జిల్లా కలెక్టర్ వరకు గ్రామానికి చెందిన ప్రముఖులు ఫిర్యాదు చేయం జరిగింది . అందులో భాగంగానే ఈరోజు సర్వే నిర్వహించి గుట్టకు నాలుగు వైపులా హద్దురాలను ఏర్పాటు చేయడం జరిగింది.త్వరలోనే నాలుగు వైపు పూర్తి కంచెను ఏర్పాటు చేస్తామని. ఇకపై దేవస్థాన భూమిలో రోడ్డు పనులు గాని మట్టి తవ్వకంగాని ఎలాంటివి కూడా చేపట్ట వద్దని చేపట్టిన యెడల చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు సుమారు 15 ఎకరాల పైగా అన్యాక్రాంతమైన భూమిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్వేయర్ పవన్ కుమార్, మండల సర్వేయర్ రజినీకాంత్, దేవస్థాన అధికారులు సుమతి, అంబాటి నాగిరెడ్డి, గ్రామ జిపిఓ రాణి, డిప్యూటీ తాసిల్దార్ సురేష్, గ్రామ ప్రముఖులు చేకూరి గణేష్ మాదిగ, పొట్లపల్లి చిన్నస్వామి, పొట్లపల్లి నరసింహ, నీలకంఠం లింగస్వామి, ఏర్పుల దామోదర్, ఏర్పుల రాకేష్, పున్న విష్ణు, మాచర్ల యాదగిరి, ఏర్పుల సత్తయ్య, పొట్లపల్లి వేణు, మోర రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇండోర్ స్టేడియానికి భద్రతా ఏర్పాట్లు

**మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి**



**చౌటుప్పల్.నవంబర్ 24. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రం వలిగొండ రోడ్డులో గల తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణానికి చుట్టూ ఫెన్సింగ్ తో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. సోమవారం తన సిబ్బందితో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలైన 173,174 సర్వే నెంబర్లలో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియానికి చుట్టూ ప్రహరీ లేకపోవడంతో ఇండోర్ స్టేడియంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, క్రీడా ప్రాంగణంలో కస్తూరిబా పాఠశాల విద్యార్థినులు ఆనందంగా ఆడుకోవడానికి, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా ఉండడానికై ఇండోర్ స్టేడియం పరిరక్షణకై కమిషనర్ కంచ నిర్మాణం చేయించ తలపెట్టి తక్షణమే సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఓ శ్రీధర్ రెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపల్ కంది భవాని , బస్తీ దవాఖాన వైద్యులు , మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్లు సంతోష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్ప్ ప్రోగ్రాం



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 24(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్ప్ ప్రోగ్రాంలో భాగంగా ధ్యానము ఒత్తిడి ఎలా తగ్గించుకోవాలి అనే విషయాల పైన అవగాహన కలిగించటానికి గాను హెల్ప్ ప్రోగ్రామ్ యాదాద్రి జిల్లా కేంద్ర సమన్వయకర్త సోమేశ్వరి, మనీ,విద్యార్థిని విద్యార్థులకు మెడిటేషన్ ఒత్తిడి నివారణ మార్గాలను సాధన చేయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి, స్టూడెంట్ కౌన్సిలర్ మంగ్యా నాయక్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ



**పరిగి క్రైమ్ మిర్రర్):** పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని సోమవారం దోమ మండల పరిధిలోని లింగన్ పల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారంగా మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ రాజ్యం ఇందిరమ్మ చీరలు మహిళా సంఘాల గ్రూప్ సభ్యులకు పంపిణీ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పకుండా కార్యక్రమాలు చేసి చూపిస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు మహిళలు ఇందిరమ్మ చీరలు చూసి చాలా చక్కగా బాగా ఉన్నాయి అని తెలుపుకుంటూ ఆనందంతో ఉన్నారు.ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి ప్రత్యేకంగా మహిళా సంఘాల సభ్యులు మహిళలు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్, రాములు, నర్సింలు, వెంకటయ్య, ఏం, వెంకటయ్య, ఆంజనేయులు, చిత్ర, వెంకట్, బల్ల దస్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మ అయిన ఓటు

**టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్**




**కూకట్ పల్లి, నవంబర్ 24 (క్రైమ్ మిర్రర్) :**ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మ అయిన ఓట్ చోరీని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతామని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. ఓటు చోరీ అయ్యే విధానాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిపిసిసి ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్ లో ఇన్చార్జి రమేష్ అధ్యక్షతన బ్లాక్, డివిజన్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఓట్ చోర్ ను అడ్డుకునేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు గట్టిగా పోరాడాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని రేపటి నుండే మొదలుపెట్టనున్నట్లు రమేష్ తెలిపారు.

# కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



## సమాజ సంక్షేమమే మీడియా ధ్యేయం కావాలి

## రిపోర్టర్ల సంక్షేమమే యూనియన్ లక్ష్యం....... విరాహత్ అలీ

**కుత్బుల్లాపూర్, నవంబర్ 24 (క్రైమ్ మిర్రర్)** సమాజ సంక్షేమమే జర్నలిస్టుల ధ్యేయమని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ టి యు డబ్ల్యూ జే (ఐజేయు) నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం షాపూర్ నగర్ లోని శుభం బంకెట్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విరాహత్ ఆలీ ముఖ్య అతిధిగా హరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన గోలిపెల్లి దయాకర్ రెడ్డి ని అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సాయిబాబా, రెడ్డెబోయిన మల్లేశ్ లను, కార్యవర్గ సభ్యులను సన్మానించి అభినందించారు. అనంతరం విరాహత్ అలీ మాట్లాడుతూ రిపోర్టర్ల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పనిచేస్తుందని అన్నారు. అన్ని కష్ట నష్టాల్లో యూనియన్ ప్రతి ఒక్క రిపోర్టర్ కు అండగా నిలుస్తుందని అన్నారు. అదే సమయంలో ప్రతి విలేఖరి కూడా సమాజం పట్ల భాద్యతగా పనిచేయాలని సూచించారు. అతి త్వరలోనే జరల్నిస్టులు శుభవార్త వింటారని తెలిపారు. జర్నలిస్టుల కోసం నిబద్ధతతో పనిచేస్తున్న యూనియన్ కేవలం టీయూడబ్ల్యూజే%-%ఐజేయూ అని పునరుద్ఘాటించారు. విలేఖర్ల పేర్లతో కొంత మంది బెదిరింపులకు పాల్పడుతూ రిపోర్టర్ల వృత్తికి మచ్చ తెస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. త్వరలోనే రిపోర్టర్లకు జర్నలిస్ట్ హెల్త్ కార్డు ద్వారా అన్ని ప్రైవేటు, కార్పోరేట్ హస్పిటల్స్ లో కూడా ఉచితంగా వైద్యం అందబోతుందని తెలిపారు. అలాగే కుత్బుల్లాపూర్ లో రిపోర్టర్లకు పలు సమస్యలు ఉన్నాయని వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుకుంటామని అన్నారు. మేడ్చల్ %-%మల్కాజ్ గిరి జిల్లా కమీటీ అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని అభినందిస్తూ



యూనియన్ సభ్యుల కోసం నిరంతంర పనిచేస్తున్న సంఘం తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అని అన్నారు. 70 మంది సభ్యుల నుండి 110 మంది సభ్యులకు పెరగడం అభినందనియని అన్నారు. జిల్లా రిపోర్టర్లకు జిల్లా కమిటీ ఎల్లప్పుడు అండా ఉంటుందని అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులకు విరాహత్ ఆలీ చేతులు మీదుగా యూనియన్ సభ్యత్వ కార్డులను అందచేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు విరాహాత్ ఆలీని ఘనంగా సన్మానించి ,మెమెంటో అందజేశారు. అలాగే అతిధిలుగా హజరైన రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్రాం రెడ్డి, జిల్లా కార్యధర్శి వెంకట్రాం రెడ్డి, నేషనల్ కౌన్సిల్ సభ్యులు నాగేంద్ర చారి ని కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ప్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు జీ సితారామారావు, దేవెందర్ గుప్తా, కల్కిమూర్తి, వి సురేశ్ గౌడ్, శ్రీధర్ కార్యనిర్వాహక కార్యదర్శులు రణధీర్, శేషారెడ్డి, సంయుక్త కార్యదర్శులు జీ శ్రీనివాస్, ప్రవీణ్, ఎండీ అన్వీర్, ఎల్లంపల్లి నర్సింహ్మలు, కోశాధికారి శివశర్మ, సంతోష్ యాదవ్, లక్ష్మణ్, లియాఖత్ ఆలీ, గ్రంధాలు, సంతోష్ , నవీన్ రాజు, నాగబాబు, శ్రీనివాస్ సలహాదారులు గంటూర్ శేఖర్, నాగేంద్ర చారి, కే వెంకట్, ముక్కర్ల లాలయ్య, గౌస్ మొయినుద్దిన్, సిరిగిరి శ్రీనివాస్, కుంట అనీల్, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# పెట్టుబడిదారులకు లబ్ధి చేకూర్చే నాలుగు లేబర్ కోడ్ చట్టాన్ని రద్దు చేయాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌ల విధానాన్ని రద్దు చేయాలని బాలాపూర్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన సభలో సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ విధానాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు నాయకులు జర్పుల శివప్రచండ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు దాసరి బాబు, శేఖర్ యాదవ్ సిఐటియు సీనియర్ నాయకులు యాదగిరి చారి, నిరంజన్, కిషన్, సత్యం, లక్ష్మారెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులకు విఘాతం కల్పించి పెట్టుబడిదారుల ప్రయోజనం చేకూర్చే ఈ నాలుగు లేబర్ కోడ్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, నాలుగు లేబర్ కోడ్ కార్మిక చట్టంలో పూర్తిగా పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూర్చేలా కంపెనీ యాజమాన్యాల ప్రయోజనాల కోసం 100మంది కార్మికులు ఎక్కడ పనిచేసినా గత కార్మిక చట్టాలలో ఉన్న కార్మిక



హక్కులను నియమ నిబంధనలను కాలరాస్తు 300 మంది కార్మికుల వరకు పనిచేసే కార్మికులపై పూర్తి నియంత్రణ హక్కులు యాజమాన్యానికి ఈ చట్టం కల్పిస్తుందని తద్వారా చిన్న పరిశ్రమలలో పనిచేసే కార్మికుల ప్రయోజనాలకు తీవ్ర ఆటంకం కలిగిస్తూ కార్మికులకు ఎటువంటి హక్కులు లేకుండా చేయడంతో కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని, ఎక్కువ పనిగంటల నిబంధనలతో పెద్ద చిన్న పరిశ్రమల యాజమాన్యాలకు పూర్తి హక్కులు కల్పించడంతో శ్రమ శ్రమదోపిడీకి అవకాశం కల్పిస్తుందని, కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఆవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టి కార్మికుల హక్కులకై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని నాలుగు లేబర్ కోడ్ విధానాలను రద్దు చేసే వరకు పోరాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లికార్జున్, బురాన్, మురళి, సోమ్లా నాయక్ ,మోహన్, శీను నాయక్, పెద్ద రాములు, షేక్ మొహమ్మద్ భాషా, పాపయ్య, శ్రీనివాస్, సాయిలు, అబ్దుల్ ఖాదీర్, భాషా, నిస్సార్, మహమ్మద్ అహ్మద్, సోను, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**మునుగోడు క్రైమ్ మిర్రర్:** సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం అన్నారు..మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో వివిధ మండలాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. విద్యా వైద్య రంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేయాలని కోరారు..జిల్లా మండల నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప గుడి ప్రారంభోత్సవానికి విచ్చేసిన



## గుత్తా అమిత్ కుమార్ రెడ్డి

చిట్యాల మండలం ఉరుమడ్ల మరియు వెంబావి గ్రామాల సరిహద్దు (బోడ గుట్ట) ప్రాంతం లో నిర్మించిన తల పెట్టిన శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమానికి ఈ రోజు తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి విచ్చేసి కొబ్బరి కాయ కొట్టి దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమమం లో అయ్యప్ప స్వాములు, గురు స్వాములు, వారి వెంట మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ ఫోలగోని స్వామి ,సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్ ,జనపాల శ్రీను ,పాకాల దినేష్, కురుపటి లింగయ్య ,ఉయ్యాల లింగయ్య ,మేడబోయున శ్రీను, అనంతుల శంకర్,వసుకుల స్వామి, జనపాల జానయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మండలములోని రత్తిపల్లి ,కిష్టాపురం,ఎల్లగూడెం గ్రామాల్లో ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశారు..జిల్లా ,మండల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు..